RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 21 పేజీలు - 5 వెల - 02/- ఆదివారం 15 డిసెంబర్ 2024




● గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం సిద్ధం
● ప్రతి నెల 10లోపు విద్యా సంస్థలకు నిధులు
● ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం
● గురుకులాల బాటను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం ● గురుకుల పాఠశాలను సందర్శించిన సీఎం ● గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభం

# చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 14:** ఇటీవలే గురుకులాల డైట్? ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థే. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి కూడా గురుకులాల విద్యార్థే. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్? రెడ్డి సందర్శించారు. అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్? డైట్‌ను ప్రారంభించారు. ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కొంతవరకు గురుకులాల ప్రభావం తగ్గిందని సీఎం అన్నారు. గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్? ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్ ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్? ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు. 16 ఏళ్లలో ఒక్కసారైనా కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని మండిపడ్డారు. పారు. డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నా మన్నారు. విద్యార్థులపై పెడుతున్న పెట్టుబడి ఖర్చు కాదని, భవిష్యత్తులో పునర్నిర్మాణం కోసం పెట్టే ఖర్చు అని సీఎం రేవంత్? పేర్కొన్నారు. గురుకులాల్లో మార్పులు తీసుకు వస్తున్నామని, ఇక్కడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం తెలిపారు. "ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను హాస్టళ్లలో పెడుతున్నారు. మనల్ని నమ్మి తల్లిదండ్రులు పిల్లలను గురుకులాల్లో పెడుతున్నారు. విద్యార్థుల మృతిపై మనం ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వివరాలు 2లో






## సినిమా ఎప్పుడూ భావోద్వేగాల

# యుద్ధ భూమే..

● దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుంది
● అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారు
● కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
● సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ కౌంటర్!




**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 14:** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి అల్లు అర్జున్‌కు మద్దతుగా మాట్లాడారు. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. "సినిమావాళ్లు చేసేది పక్కా బిజినెస్. హీరోలు డబ్బులు పెడుతు న్నారు. ఆ తర్వాత సంపాదించుకుంటున్నారు. వాళ్లేమైనా సరిహద్దుల్లో సైనికుల వలే యుద్ధాలు చేస్తున్నారా?" అని నిన్న ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సీఎం కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.తాజాగా బండి సంజ య్ స్పందించారు. సినిమా ఎప్పుడూ భావో ద్వేగాల యుద్ధ భూమేనని అన్నారు. దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుందని తెలిపారు. దేశభక్తి కేవలం సరిహద్దుల్లోనే కాదు, ప్రజల్లో స్ఫూర్తి నింపడంలో కూడా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అనేక సినిమా పాటలు దేశాన్ని కదిలించాయని గుర్తు చేశారు. అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారని, ఆయన విషయంలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని బండి చెప్పుకొచ్చారు.

# ఎట్లుండే... తెలంగాణ ఎట్ల అయింది

● ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పిల్లల పోటీ ● గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తోంది.. : కేటీఆర్

**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 14:** ఎట్లుండే తెలంగాణ.. ఎట్ల అయింది.. ముఖ్యంగా గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లిదండ్రులలో ఆవేదన రేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారని కేటీఆర్ విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ పడితే ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు. గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు.. పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి. కెమెరాల ముందు హంగామా చేసుడు కాదు.. గురుకుల బిడ్డల



గుండెచప్పుడు వినండి. మంది మార్బలంతో దండయాత్ర చేయకండి.. గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి అని కేటీఆర్ సూచించారు. చివరకు ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాం...




5లో

# నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

● పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు
● తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలు



**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 14:** రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. 783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. పలు కారణాల వల్ల గ్రూప్-2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఇటీవల దిగిన పాస్ పోర్టు సైజు ఫొటో, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులు సూచించారు. ఇక మహిళా అభ్యర్థులకు మంగళసూత్రం, గాజుల వరకే అనుమతించనున్నారు. ఇతర ఆభరణాలు ఉంటే అనుమతించమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చెప్పులే ధరించాలన్నారు. బెల్టులు, రిమోట్ కీస్‌కు అనుమతి లేదని తెలిపారు.



# అల్లు అర్జున్‌పై మాకు ఎలాంటి కక్ష లేదు

● మహిళ చనిపోతే అరెస్ట్ చేయవద్దా? ● చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న మహేశ్ కుమార్ గౌడ్

**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 14:** సినీ నటుడు అల్లు అర్జున్‌పై తమకు ఎలాంటి కక్ష లేదని, అయినా ఆయన కారణంగా ఓ మహిళ చనిపోతే అరెస్ట్ చేయవద్దా? అని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. చిత్ర పరిశ్రమ చెన్నై నుంచి వివరాలు 2లో

## సీఎం రేవంత్‌కు సింధు ఆహ్వానం...



**అక్షర వేదం/హైదరాబాద్,14:** భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, తెలుగు తేజం పీవీ సింధు తన కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న సింధు. తన పెళ్లికి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వానపత్రిక అందించారు.

## చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)

చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, సిబ్బందిపై ఉంది. గతంలో డైట్? విషయంలో బిల్లులు రాలేదని నాణ్యత తగ్గిస్తున్నామని చర్చలు వస్తున్నాయి. ప్రతి నెల 10లోపు గ్రీన్?ఛానల్? ద్వారా అన్ని విద్యాసంస్థలకు సంబంధించిన నిధులు వస్తాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఉచితంగా కరెంట్? ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాం. ప్రతి రోజు అధికారులు డైట్? తిని, నాణ్యత చూడాలని సూచించామన్నారు. 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేశామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఐటీఐల్లో చేరితే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. రంగారెడ్డి జిల్లాలోనే యంగ్ ఇండియా స్కిల్స్? వర్సిటీ ఉందని గుర్తు చేశారు. స్కిల్స్ వర్సిటీ దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. చిన్నారులతో సీఎం రేవంత్? రెడ్డి కాసేపు ముచ్చటించి, మధ్యాహ్న భోజనం వారితో కలిసి చేశారు.

## మహిళపై చిరుత దాడి

**- తలకు తీవ్ర గాయాలు..**

**రిమ్స్ ఆసుపత్రికి తరలింపు**

**అక్షర వేదం/ఆదిలాబాద్,డిసెంబర్ 14:** ఆదిలాబాద్ జిల్లాలో మరోసారి చిరుత విరుచుకుపడింది. బజార్ హత్నూర్ మండలం డెడ్రాలో బహిర్భూమికి వెళ్లిన మహిళపై చిరుత దాడి చేసింది. చిరుత దాడిలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న బాధితురాలిని స్థానికులు గమనించి.. చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. బాధితురాలిని భీమాబాయిగా గుర్తించారు. బాధితురాలి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఇటీవలే కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ యువతిపై పులి దాడి చేసి ప్రాణాలు తీసిన సంగతి తెలిసిందే. జిల్లాలోని కాగజ్‌నగర్ మండల పరిధిలోని బెంగాలీ క్యాంపు ఆరో నెంబర్ విలేజ్ సమీపంలో గన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ కూలీకి వెళ్లింది. పత్తి చేనులో పత్తి ఏరుతుండగా.. పులి వెనక నుంచి అకస్మాత్తుగా దాడి చేసింది. ఊహించని పరిణామం యువతి పులిని ప్రతిఘటించలేక పోయింది. దీంతో పులి మహిళ మెడ భాగంలో తీవ్రంగా దాడి చేసింది. గమనించిన మిగతా కూలీలు కేకలు వేశారు. పులి అక్కడి నుంచి పారిపోయింది. మిగతా కూలీలు ఆమెను ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో లక్ష్మి ఆస్పత్రికి వెళ్లేలోగా మృతి చెందింది.

## అల్లు అర్జున్‌పై మాకు ఎలాంటి కక్ష లేదు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ రావడానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రులే కారణమన్నారు.తొక్కిసలాట కారణంగా ఓ పేద మహిళ చనిపోతే చర్యలు తీసుకోవద్దా? అన్నారు. అనుకోకుండా ఈ దుర్ఘటన జరిగినప్పటికీ చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. చట్ట ప్రకారమే అల్లు అర్జున్‌పై కేసు పెట్టారని, అరెస్ట్ చేశారని, ఆ తర్వాత కోర్టు బెయిల్ (మధ్యంతర) కూడా ఇచ్చిందన్నారు. ఏ నటుడిపై కూడా కాంగ్రెస్ పార్టీకి కోపం లేదన్నారు. తమకు సినిమా వారి పట్ల ప్రేమే ఉందన్నారు.సినిమా తారలపై కేసులు అన్నీ చట్టం పరిధిలోనివే అన్నారు. అల్లు అర్జున్‌పై పెట్టిన కేసును కాంగ్రెస్ పార్టీకి ఆపాదించవద్దని కోరారు. దీనిని అధికార పార్టీకి ఆపాదించే ప్రయత్నం తెలంగాణ బీజేపీ నేతలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలను ఆయన ఖండించారు.



# హనుమకొండలో ముకుంద జ్యువెలర్స్ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**• అంగరంగ వైభవంగా ప్రారంభమైన ముకుంద జ్యువెలర్స్**







**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 14 (అక్షర వేదం):** మొట్టమొదటి సారిగా హనుమకొండలో జ్యువలరీ ఫ్యాక్టరీ అవుట్ లెట్ నూతన బ్రాంచ్ ముకుంద జ్యువెలర్స్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి-నీలిమ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను ముకుంద జ్యువెలర్స్ ప్రతినిధులు మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ KPHP, కొత్తపేట, సోమాజిగూడ, ఖమ్మం నందు తమ బ్రాంచ్లను ప్రారంభించామని, మేము ఊహించిన దానికంటే ఎక్కువ సక్సెస్ కావడంతో నేడు హనుమకొండలో తమ ఇంకో నూతన బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగిందని సంస్థ ఎండి నరసింహారెడ్డి తెలిపారు. మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి నిఖితారెడ్డి, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం

**• ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన హరీశ్‌రావు • వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో కలవరం • కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించలేరా..? : హరీశ్‌రావు**



**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 14:** విద్యార్థుల ఆరోగ్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తద్వారా విద్యార్థులు ప్రాణాలు సంకటంగా మారాయని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి వారికి చికిత్స అందించారని పేర్కొన్నారు. నాలుగు రోజులు గడిచినా అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్‌పై ఉండటం చూస్తే మనసు కలిచివేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. మొన్న శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం. చూడడానికి వెళ్తే ప్రతిపక్ష నాయకులను అడ్డుకుంటారు. సబితా ఇంద్రా రెడ్డిని, సత్యవతి రాథోడ్‌ని అరెస్టు చేశారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తుపై లేదా? నిన్న నల్గొండ %-% కేతేపల్లి మండలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురయ్యాడు. ఆసుపత్రి పాలయ్యాడు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాక్‌లు నిత్య కృత్యం అవుతున్న ప్రభుత్వం ముద్దు నిద్ర వేడడం లేదు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ

**• నిరుద్యోగులకు డిప్యూటీ సీఎం తీపి కబురు**

**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 14:** నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాలుగా మెస్, 16 సంవత్సరాలుగా కాస్మోటిక్స్ ఛార్జీలలో పెరుగుదల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. అలాగే త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు.

## మార్చి 3 నుంచే ఇంటర్ పరీక్షలు!!

**• తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!**

**• పరీక్షల తేదీలపై కసరత్తు చేస్తున్న అధికారులు**

**• అధికారికంగా ప్రకటన వెలువడడమే తరువాయి**



**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 14:** ఇంటర్ పరీక్షల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని, షెడ్యూల్ ఖరారు చేసే అంశం తుది దశలో ఉందని అధికార వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ దాదాపుగా ఖరారైందని వివరించాయి. వచ్చే వారంలో అధికారికంగా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అనధికారిక సమాచారం ప్రకారం.. మార్చిలో పరీక్షలు నిర్వహించాలని, ఆ నెలాఖరులోగా అన్ని పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.దీనికి అనుగుణంగా మార్చి 3వ తేదీ నుంచే ఇంటర్ పరీక్షలు ప్రారంభిచనున్నట్లు సమాచారం. ఇంటర్ అన్ని గ్రూపులకు చెందిన పరీక్షలు నిర్వహించేందుకు దాదాపు 15 నుంచి 20 రోజుల సమయం పడుతుంది. నెలాఖరులోగా పరీక్షలు పూర్తిచేయాలంటే మార్చి 3న పరీక్షలు ప్రారంభించాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. ఇక, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ ఫిబ్రవరిలో పూర్తిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫీజు గడువు డిసెంబర్ 3 తో ముగియగా ఆలస్య రుసుముతో జనవరి 2 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఇంటర్ బోర్డ్ కల్పించింది. రూ.2 వేల ఆలస్య రుసుముతో ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 నుంచి 10 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవుతారని ఇంటర్ బోర్డ్ అధికారులు తెలిపారు. దీనికి తగ్గట్లు రాష్ట్రంలో పరీక్షలకు ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.

## ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోంది

**• ప్రధాని మోదీపై అసదుద్దీన్ ఆగ్రహం**

**• రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 చదవాలని ప్రధానికి సూచన**

**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 14:** దేశ ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోందని, మతపరమైన, స్వచ్ఛంద సేవా కార్యకలాపాల కోసం సంస్థలను ఏర్పాటు చేసే స్వేచ్ఛను ఈ ఆర్టికల్ దేశ ప్రజలకు ఇచ్చిందని హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. కానీ ప్రధాని మోదీ మాత్రం వక్ఫ్ బోర్డుతో రాజ్యాంగానికి సంబంధం లేదని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేసేముందు ఒకసారి రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను చదువుకోవాలని సూచించారు. ఇంతకీ ప్రధానికి రాజ్యాంగ పాఠాలు చెబుతోంది ఎవరో చెప్పాలని ఎద్దేవా చేశారు. బలముంది కదా అని వక్ఫ్ ఆస్తులను బలప్రయోగంతో దోచేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ భుజానికి ఎత్తుకున్న జాతీయవాదమనేది సాంస్కృతికపరమైది కాదని... అది మతపరమైనదన్నారు. మసీదుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి... మూకదాడుల ద్వారా దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మైనార్టీలు అధికారాన్ని కలిగి ఉండడాన్ని ఎవరూ ఇష్టపడడం లేదని వాపోయారు.

## మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నాం

**• తప్పు చేస్తే శిక్షపడాలి: మంత్రి సీతక్క**



**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 14:** జర్నలిస్ట్ రంజిత్‌పై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నామని, తప్పు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని తెలంగాణ మంత్రి సీతక్క అన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందే అన్నారు. ఇటీవల మోహన్ బాబు తన ఇంట్లో ఓ జర్నలిస్ట్‌పై దాడి చేశారు. ఈ ఘటనపై మంత్రి స్పందించారు.దాడిలో గాయపడిన జర్నలిస్ట్ వైద్య ఖర్చులను మోహన్ బాబు భరించాలన్నారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తమది ప్రజా ప్రభుత్వమని, జర్నలిస్ట్‌లపై దాడులకు చోటు లేదన్నారు. జర్నలిస్ట్‌ల రక్షణకు నిర్ణయాలు తీసుకుంటామన్నారు. మోహన్ బాబు కుటుంబంలో వివాదం నేపథ్యంలో ఈ వార్తను కవర్ చేసేందుకు జర్నలిస్టులు జల్‌పల్లిలోని మోహన్ బాబు నివాసానికి వెళ్లారు. ఈ సమయంలో జర్నలిస్ట్‌పై మోహన్ బాబు దాడి చేశారు. ఈ ఘటనలో జర్నలిస్ట్ రంజిత్ గాయపడ్డారు. దీనికి సంబంధించి మోహన్ బాబుపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా హైకోర్టు కొట్టివేసింది.

# ఏమి ఇచ్చి రుణం తీర్చుకొను కామ్రేడ్స్ వీరే నా కుటుంబం... అల్లం నారాయణ

**• జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా అల్లం నారాయణ జన్మదిన వేడుకలు..**



**అక్షర వేదం/హైదరాబాద్:** తెలంగాణ యూనియన్ అఫ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జన్మదిన వేడుకలు.అంగరంగ వైభవంగా కన్నుల పండుగల నిర్వహించారు. హైదరాబాద్ లోని గెస్ట్ హౌస్ లో నిర్వహించి జన్మదిన వేడుకలో తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు ఆందోల్ మాజీ శాసనసభ్యులు, చంటి క్రాంతి కిరణ్, మాజీ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శేఖర్ సాగర్ ల ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించి సన్మానం చేశారు.. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ. తనకు ప్రేమతో జన్మదిన వేడుకలు నిర్వహించిన జర్నలిస్టులందరిని అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా భావోద్వేకంగ ఏమి ఇచ్చి మీ రుణం తీర్చుకొను కామ్రేడ్స్, మీరే నా కుటుంబం అంటూ జర్నలిస్టులను ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ ఆయన ప్రసంగించారు. జర్నలిస్ట్ అంతా నా కుటుంబం మీ సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అల్లం నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ,యోగి, రంగారెడ్డి జిల్లా నాయకులు విట్టల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా జర్నలిస్టు నేతలు, వెంకన్న, మురళీ యాదవ్, కిరణ్ కుమార్ ఎం నరేష్, డి శ్రీనివాస్, రాజు,కృష్ణా,రాము, పరశురాములు,నాగేంద్రబాబు, రెహమాన్, శంకర్, కిషోర్, లక్ష్మారెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల జాడ ఎక్కడ?

**• రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వని రెండు ప్రభుత్వాలు**



**అక్షరవేదం/రామగిరి:** శనివారం రామగిరి మండలం సెంటనర్ కాలనీ లో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే పేద ప్రజల బతుకులు మారుతాయని,నాలుగున్నర కోట్ల ప్రజలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని సుదీర్ఘమైన తెలంగాణ సాధన కోసం పోరాటం చేస్తే,తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాల అయిన తర్వాత కూడా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ప్రభుత్వాలు, తెలంగాణలో ఏర్పడ్డాయి ఉద్యమ పార్టీతో అధికారం చేపట్టి పది సంవత్సరంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకపోవడం బాధాకరం, తర్వాత కాంగ్రెస్ పార్టీ అనేకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడిచిన రేషన్ కార్డులు ఇవ్వకపోవడం బాధాకరం కొత్తగా పెళ్లి చేసుకున్న వాళ్లు చాలామంది పేదవాళ్లు రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతుంటే పరిపాలన చేసే నాయకులు మాత్రం ఇవేమీ మాకు పట్టవు అన్నట్టు వారి స్వార్ధ రాజకీయాల కోసం పనిచేస్తున్నారు.ఒకపక్క కేంద్ర ప్రభుత్వం ఉచితంగా రేషన్ కార్డు బియ్యం ఇస్తుంటే రేషన్ కార్డులు ఇవ్వడానికి వీరికి ఏమి ఇబ్బంది అని బిజెపి పార్టీ తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించుచున్నాము.ఇప్పటికైనా పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోలుమూరి.శ్రీనివాస్ సెంటర్ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ బిజెపి సీనియర్ నాయకులు మెరుగు.శ్రీకాంత్ పాల్గొన్నారు.

# 317 జీవోను తక్షణమే రద్దు చేయాలి

**• జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ**




**అక్షర వేదం/ముషీరాబాద్:** జీవో 317 వలన కోల్పోయిన స్థానికను తిరిగి సాధించడానికి వెంటనే జీవో 317 రద్దు చేయాలని జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ జీవో తీసుకువచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయడానికి మంత్రివర్గ సబ్ కమిటీ వేసిన న్యాయం జరగడం లేదని పేర్కొంది. ఈ మేరకు శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లోజీవో 317 వలన స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయ స్థానికత సాధనకై జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ మహా నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ జీవో కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాడిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని చేర్చుమని, ఈ జీవో బాధితులకు న్యాయం చేయవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవాలని కోరారు. జేఏసీ అధ్యక్షులు విజయకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానికత కోల్పోయిన ఉద్యోగుల అందరికీ స్థానికత ఇవ్వడం కోసం అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వానికి ఆర్థికంగా ఎలాంటి ఇబ్బంది లేదని, స్థానికత కోల్పోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సందీప్, వినయ్ కుమార్, నర్సింలు, వెంకన్న, చాముండేశ్వరి, హారతి, హాఫీజ, రమేష్, మల్లేష్, ఐలయ్య, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి బాలుర వసతి గృహాన్ని తనీఖి చేసిన మేయర్,కమిషనర్

**• విద్యార్థులను సమ్యసలు అడిగి తెలుసుకున్న మేయర్**

**• డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపుపై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు**




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మల్లాపూర్ డిసెంబర్ 14:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మేడ్చల్ జిల్లా మల్లాపూర్ లోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మున్సిపల్ కమిషనర్ రామలింగం తో కలిసి తనిఖీ చేశారు.నూతన మెనూను అవిష్కరించారు. అనంతరం వసతి గృహాల పరిసరాలను,మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల న్యాయమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆహారం,వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ సంధర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్ స్కూళ్ళు, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం,అల్పాహారం కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్ కు సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు.భోజనం వండడానికి ముందే ప్రతీ రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,నాసిరకం,నాణ్యతా లేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ రవిందర్,కార్పోరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు...



**అక్షరవేదం/పెద్దపల్లి:** శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి నియోజకవర్గం సుల్తానాబాద్ మండలం భూపతి పూర్ లోని బాలుర బిసి గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు.కామన్ డైట్ మెన్యు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు బ్యాండ్ మేళాలు వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెన్యూ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. పాఠశాలలోని విద్యార్థులు తల్లిదండ్రుల అభిప్రాయాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. లిపెద్దపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ వనరులే రాష్ట్రంలోని బలమైన వనరులని, వీరి అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి దాగి ఉందని అన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృడ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా: మాజీ ఎంపీపీ



**అక్షరవేదం/కాల్వ శ్రీరాంపూర్:** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్, కస్తూరిబా బాలికల హాస్టల్, మల్యాల గ్రామ పరిధిలో గల మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ను శనివారం తాసిల్దార్ ఎండి వకీల్ తో కలిసి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టల్ల లో సీఎం రేవంత్ రెడ్డి డైట్ చార్జీలు పెంచిన సందర్భంగా హాస్టల్స్ పరిశీలిస్తున్నామని సారయ్య గౌడ్ అన్నారు. కస్తూరిబా పాఠశాలలో తాగునీటి సమస్య ఉన్న విషయంపై ఎమ్మెల్యే తాగునీటి కోసం బోర్వెల్ వేయించనున్నట్లు తెలిపారు. హాస్టల్లోని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెడుతున్న విషయంపై ఆయా హాస్టల్ లో విద్యార్థులను అడిగి తెలుసుకున్నట్లు అన్నారు. పలు హాస్టల్లో ఆట వస్తువులు అడిగారని విద్యార్థులకు ఆట వస్తువులు అడిగారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతామన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా హాస్టల్స్ ను పట్టించుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచి నిరుపేద హాస్టల్ విద్యార్థులకు అండగా ఉంటున్నారు అన్నారు. ఈ మూడు హాస్టల్లో ఉన్న కొన్ని సమస్యలు మా దృష్టికి రావడం జరిగిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహ ప0క్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గర్రెపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, నాయకులు ఎనగంటి రవి, మాదాసు సతీష్, శివరామకృష్ణ, మేడి అశోక్ గౌడ్, శ్రవణ్ కుమార్, హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ, కస్తూర్బా ప్రిన్సిపాల్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కామన్ డైట్ మెనూ ప్రారంభించిన స్వామి

**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 14:** రామగుండం నియోజకవర్గం లోని గోదావరిఖని మహాత్మ జ్యోతిభా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల స్కూల్ లోశనివారం ఎమ్మెల్యే అదేశాలతో ప్రతినిధిగా కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి పాల్గొని కామన్ డైట్ మెనూ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహంకాళి స్వామి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు విద్యపైన దృష్టి సారించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెస్ ఛార్జీలు భారీగా పెంచడం జరిగిందని అన్నారు. ఈ పాఠశాలకు సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.




# వైజ్ఞానిక పోటీల్లో రామ్ చరణ్ ప్రతిభ




**అక్షరవేదం/రామగిరి:** బేగంపేట గ్రామానికి చెందిన ఇల్లందుల రామ్ చరణ్ జిల్లా స్థాయిలో జరిగిన వైజ్ఞానిక పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితీ స్థానంలో నిలిచాడు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న రామ్ చరణ్ ప్లాస్టిక్ నుండి పెట్రోల్ డీజిల్ తయారు చేసే విధానాన్ని రూపొందించి ఎన్టిపిసి లో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక పోటీల్లో ప్రదర్శించాడు.జిల్లా కలెక్టర్ డీఈవో అధికారులు పలువురు ఉపాధ్యాయులు రామ్ చరణ్ ప్రతిభను ప్రశంసించారు. రామ్ చరణ్ తల్లిదండ్రులైన ఇల్లందుల సంజీవ్ శోభారాణి లను గ్రామస్తులు అభినందించారు.

# ఆసర్ల మౌనిక బీరప్పకు ఘనంగా సన్మానం

**- పాల్గొన్న పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, డిసెంబర్ 14:** యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనరల్ సెక్రటరీగా ఎన్నికైన అసర్ల మౌనిక బీరప్పను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, టీపీసీసీ సెక్రటరీ సరిత.ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఆసర్ల బీరప్ప, మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్కారాలు, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో యూత్ కాంగ్రెస్ యొక్క ప్రాముఖ్యతను వారు వివరించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అసర్ల మౌనిక బీరప్ప పార్టీకి మరింత సేవచేయాలని, యువతను ప్రేరేపించడంతో పాటు పార్టీలో కొత్త శక్తిని నింపేలా కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కుట్టుమిషన్ పంపిణీ..!



**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 14:** గోదావరిఖనిలోని భరోసా వ్యవస్థాపకురాలు నసీమా ఆధ్వర్యంలో శనివారం పెద్దపెల్లి జిల్లా కాపుల పల్లిలో పుష్పలత అనే మహిళకు జీవనోపాధి కొరకుకుట్టుమిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జీవనోపాధికి భరోసా అండగా ఉంటుందని, జీవనోపాధి కొరకు కష్టంగా మహిళలు ఎవరైనా ఉంటే వారికి ఉచితంగా కుట్టు మిషను పంపిణీ చేస్తామని నసీమా తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు రబ్బాని, అభిరం, మాదరవైన మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా దత్త జయంతి వేడుకలు

**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 14:** మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామ శివారులోని దత్తాశ్రమంలో శనివా రం శ్రీ ఆరతి గురు మాతాజీ ఆధ్వ ర్యంలో దత్త జయంతి పురస్కరిం చుకొని సప్తహా గురుచరిత్ర పారా యణం వేడుకలు ఘనంగా నిర్వ హించారు.రుద్రాభిషేకం నవగ్రహ వాస్తు క్షేత్రపాలక సార్వతో భద్ర ప్ర యుక్త మంటప అలాగే పండిత బృందం వారిచే గురు దత్తాత్రేయ స్వామి నిత్యాభిషేకాలు హెూమాలు జరిగాయి.ఈ సందర్భంగా శ్రీ ఆరతి గురు మాతజీ దత్తాత్రేయుడు అత ని లీలలు అతని గొప్పతనం గురిం చి భక్తులకు వివరించారు ఈ కార్య క్రమంలో భక్తులతో పాటు గ్రామస్తు లు పాల్గొన్నారు.



# సిమ్స్ మెడికల్ కాలేజీకి వృద్ధురాలి మృతదేహం దానం..!

- సమాజం పట్ల బాధ్యతను చాటుకున్న ప్రతినిధులు
- గౌరవంగా స్వీకరించిన అనాటమీ విభాగం



**అక్షరవేదం/గోదావరిఖని: డిసెంబర్ 14:** సింగరేణి ఇన్నిట్యూట్ ఆఫ్ మెడికల్ కళాశాలకు ఓ వృద్ధురాలి మృతదేహాన్ని దానం చేసి ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమ ప్రతినిధులు సమాజం పట్ల బాధ్యతను చాటుకున్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో వైద్య విద్యార్థులు ప్రయోగాలు చేసుకునేందుకు వీలుగా మృతదేహాన్ని సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం అనాటమీ విభాగంకు అప్పగించారు. ఆశ్రమ నిర్వాహకులు పీటి స్వామి తెలిపిన వివరాల ప్రకారం..గోదావరిఖని వీర్లపల్లిలోని ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమంలో ఎన్ లక్ష్మీ (78) అనే కంటి చూపులేని వృద్ధురాలు గత 11నెలలుగా ఉంటోంది. రొడ్డుపక్కన దీనస్థితిలో ఉన్న ఈ వృద్ధురాలిని గుర్తించిన పోలీసులు , ఈ ఏడాది జనవరిలో ఈశ్వరకృప ఆశ్రమంలో చేర్పించారు. కండ్లు కనిపించని ఈ వృద్ధురాలిని ఆశ్రమ వ్యవస్థక అధ్యక్షుడు పిటీస్వామి అక్కున చేర్చుకున్నారు. అందరితో సరదాగా ఆశ్రమంలో ఉంటున్న వృద్ధురాలు, శనివారం తెల్లారుజామున మృతి చెందింది. కాగా, గతంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, దేహదానంపై అవగాన కార్యక్రమం నిర్వహించగా, తన మరణానంతరం కూడా దేహాదానం చేస్తానని అంగీకారాన్ని ప్రకటించారు. వృద్ధురాలి కోరిక మేరకు సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీకి దానం చేయడానికి ఆశ్రమ నిర్వాహకులు ముందుకు వచ్చారు. ముందుగా లక్ష్మీ పార్థివ దేహానికి ఆశ్రమంలోని వృద్ధులు, నిర్వాహకులు ఘనంగా నివాళుర్పించారు. అనంతరం ప్రత్యేక అంబులెన్స్ లో గోదావరిఖని సిమ్స్ మెడికల్ కాలేజీలోని అనాటమీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పనకు అప్పగించారు. ఈ సందర్భంగా అనాటమీ విభాగంలోలక్ష్మీ పార్థివ దేహానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె. ఎస్.వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోల్ల చంద్ర శేఖర్, ప్రొఫెసర్లు, మెడికో స్టూడెంట్స్, సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం చేసి నివాళులర్పించారు.

# చైల్డ్ వికాస్ ఫౌండేషన్ (ఎన్జీవో) పనితీరును అభినందించిన కార్పొరేటర్ బన్నాల




**అక్షర వేదం/ మేడ్చల్ మల్కాజ్గిరి, డిసెంబర్ 14:** చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ట్రష్టి పుష్పారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్లాంకెట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ విచ్చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మీడియాతో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ట్రస్ట్ పుష్ప రెడ్డి మరియు మేనేజర్ రమేష్ సమాజంలో ఉన్న అత్యంత పేద ప్రజలకు విద్యా వైద్యం విషయంలో ఎంతో సహాయ సహకారాలు వాళ్ళ చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఎన్జీవో ద్వారా అందిస్తున్నారని తెలుపుతూ చిల్కానగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలకు వారి ఎన్జీవో ద్వారా వీలైనంత సహకారం అందించాలని కోరుతూ ఈరోజు జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందికి చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని సుమారు 100 బ్లాంకెట్లకు పైగా పంపిణీ చేయడం అభినందనీయమని కొని ఆడారు. అదేవిధంగా ఉమన్ ఎంపవర్మెంట్ గురించి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నందుకు నేను కూడా ఒక ఉమెన్ కార్పొరేటర్గా నా వంతు సహకారం మీకు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు చైల్డ్ వికాస్ ఫౌండేషన్ సభ్యులు మరియు వారి టీమ్ మెంబర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యాదవుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 14:** జగిత్యాల జిల్లాలో ఉన్న యాదవు ల సమస్యల పరిష్కారమే లక్ష్యం గా యాదవులందరం ముందుకు సాగుదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాద వ్ అన్నారుశనివారం మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో యాదవుల సమస్యల గురించి సంఘ బలోపేతం సభ్యత్వ నమో దు గురించి చర్చించారు.అనంత రం 28 మంది యాదవులు సభ్య త్వం తీసుకోగల వారికి అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ సభ్యత్వ రసీదులను అం దించారు.ఈ కార్యక్రమంలోయాద వ సంఘం అడహాక్ కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ముక్కెర చంద్ర శేఖర్ యాదవ్ యాదవ సభ్యులు భైర మధు యాదవ్ మ్యాకల స్వా మి యాదవ్ మదవేణి వెంకట స్వా మి యాదవ్ గెల్లె అంజయ్య యాద వ్ తిప్పన వేని నాగరాజు యాదవ్ దండికే మల్లయ్య యాదవ్ రమేష్ యాదవ్ బండారి రాజేందర్ యాద వ్ దండికే బుచ్చి రాములు యాద వ్ వెంకటేష్ యాదవ్ అరవింద్ యాదవ్ తిరుపతి యాదవ్ చిన్న వెంకటేష్ యాదవ్ లక్ష్మణ్ యాద వ్ రాజం యాదవ్ జి.మల్లయ్య యాదవ్ సుందరయ్య యాదవ్ కొమురయ్య యాదవ్ నడిపన్న యాదవ్ఎం.మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ స్కూల్లో డైట్ ప్రారంభించిన ఎస్పీ అశోక్ కుమార్



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 14:** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ మెట్ పల్లి లో జగి త్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ మరియు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ప్రిన్సిపాల్ తిరుపతి డైట్ మెనూ ప్రారంభించినారుజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మున్సిపల్ కమి షనర్ టి మోహన్ ను స్వాగతించి న ప్రిన్సిపాల్ తిరుపతి అనంతరం వంటగది స్టోర్ రూమ్స్ టాయిలెట్స్ బెడ్రూమ్స్ క్లాస్ రూమ్స్ పరిశీలించి స్టూడెంట్ తో మాట్లాడడం జరిగింది సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించి డైట్ మెనూ గురించి స్టూడెం ట్ కు పేరెంట్స్ కు వివరించి బుక్ లె ట్ ప్రారంభించినారు అనంతరం స్టూడెంట్స్ మరియు వారి పేరెంట్స్ తో కలిపి భోజనం చేసినారు ఈ కా ర్యక్రమంలో డి.ఎస్.పి రాములు సి ఐ నిరంజన్ రెడ్డి ఎస్సై కిరణ్ కు మార్ ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ మెప్మా టిఎంసిసోమి డి శివ పేరెంట్స్ వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కురుమ భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్..



**అక్షర వేదం/హైదరాబాద్:** కోకాపేటలో నిర్మించిన కురుమ విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ - దొడ్డి కొమురయ్య కురుమ భవన్ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డిని కురుమ సంఘం పెద్దలు సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య పోరాటాలను స్మరించుకున్నారు. రజాకార్లను గ్రామాల్లోకి రాకుండా, దొరల పెత్తనాన్ని అడ్డుకోవడానికి దుడ్డు కర్రల సంఘం పెట్టి పోరాడిన గొప్ప యోధుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.చాకలి ఐలమ్మ పేరును యూనివర్సిటీకి పెట్టినట్టుగానే, దొడ్డి కొమురయ్యని శాశ్వతంగా గుర్తుండిపోయేలా మంత్రివర్గ సహచరులతో మాట్లాడి సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు. దొడ్డి కొమురయ్య భవన ప్రాంగణం ఒక విద్యా వేదిక కావాలి. విజ్ఞానం పంచాలి. కురుమ సోదరులకు విద్య కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. జనాభా ప్రాతిపదికన ఫలాలు అందాలన్న సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన 98 శాతం మేరకు పూర్తయిందని ముఖ్యమంత్రి చెప్పారు. మిగిలిన రెండు శాతం పూర్తయితే దేశానికే ఆదర్శంగా నిలిచే ఈ కులగణన తెలంగాణ ప్రజల మెఘా హెల్త్ ప్రొఫైల్గా మారుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లుగా వెల్లడిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వివరించారు. రుణమాఫీ, వరికి బోనస్, ఉచిత విద్యుత్, రూ.500 కే సిలిండర్, పేదలకు వైద్య సౌకర్యాలు అందించడం వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎక్కువగా బలహీన వర్గాలకు అందాయని చెప్పారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ , హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కర్నాటక రాష్ట్ర మాజీ మంత్రి హెచ్ ఎం రేవణ్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా బీసీ సంఘం



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 14:** రాజ్యసభ ఎంపీగా ఆర్.కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికైన సంధర్భంగా ఆర్.కృష్ణయ్య కి జగిత్యాల జిల్లా బి.సి సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపి అందరికి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరిపిన నాయకులు శనివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో స్వీట్లు పం చిపెట్టి సంబరాలు జరిపినారు. బి.సి సంక్షేమ సం ఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారా యణ మాట్లాడుతూ ఆ ర్.కృష్ణయ్య కి కృతజ్ఞతలు తెలియ జేశారు. రాజ్యసభ ఎంపీ గా ఆర్. కృష్ణయ్య మరోసారి ఏక గ్రీవం అ య్యారు.శుక్రవారం రిటర్నింగ్ ఆఫీ సర్ నుంచి నియామకపత్రం అందు కున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు అభినందనలు తెలియజేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్న జగిత్యాల జిల్లా బీసీ సంఘం నాయ కులు ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య తనపై నమ్మకం ఉంచి రా జ్యసభ సభ్యులుగా తనకు అవకాశం కల్పిం చినందుకు ప్రధాని నరేం ద్ర మోడీ కేంద్ర హోంశాఖ మంత్రి అ మిత్ షా బీజేపీ అధ్యక్షులు జేపీ నడ్డా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. గత 45 సంవత్సరాలుగా తాను బీసీలకు చేస్తున్న సేవలను గు ర్తించి తనకు రాజ్యసభ సభ్యులుగా అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావి స్తున్నట్టు వెల్లడించారు.పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వే షన్లు సాధించడమే లక్ష్యంగా ఉ ద్యమం నేడు కీలక దశకు చేరుకున్నదని వివరించారుదేశ ప్రధాని మోడీ పార్లమెం ట్లో బీసీ బిల్లుకు అనుకూలంగా ఉన్నార ని వివరించారు. రెండు తెలుగు రాష్ట్రా లలో బీసీలకు అందుతున్న సంక్షేమ పథ కాలు యావత్ భారతదేశం మొత్తం అందేలాగా నరేంద్ర మోడీతో చర్చించి రూట్ మ్యాప్ ఖరారు చేసామని ఆయ న స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో జగిత్యాల జిల్లా బి.సి ఎస్సీ ఎస్టీ నాయ కులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల ల క్ష్మీనారాయణ బి.సి యువ జన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరు పురం రాంచందర్ బి.సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండు గుల వంశీ బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచ కొండ రోజా (న్యాయవాది),బీసీ సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్ బి.సి నియోజకవర్గ అధ్యక్షురా లు బండపెల్లి మల్లీశ్వరి యూత్ కో-ఆ ర్డినేటర్ హృషికేష్ గంగారెడ్డి భూపె ల్లి లక్ష్మణ్ జక్కుల రాజశేఖర్ సంద రమేష్ పోతు ప్రవీణ్ బెజ్జంకి సతీ ష్ దుమాల గంగారాం బోనగిరి కిష న్ బి.సి నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు మేయర్ అమర్ సింగ్

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, డిసెంబర్ 14:** పీర్జాదిగూడ నగరపాలకసంస్థ మేయర్ అమర్ సింగ్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ ఆహ్వానం మేరకు బండి కన్వెన్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేయర్ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను వారికి కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలను క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయులతో కలిసి పరిశీలించారు.తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ పరిసరాలు,శుభ్రతను పరిశీలించిన అనంతరం,మేయర్ విద్యార్థులతో మాట్లాడారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అందే సౌకర్యాల ప్రమాణాలు పాటించేలా,పఠన శక్తి,సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి అనంత్ రెడ్డి,సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి మరియు సాంబిరెడ్డి,భరత్ కుమార్,శశీ మోహన్ గుప్తా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,స్టాఫ్ మెంబెర్స్ విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# పూజనీయుడు యేసు




**అక్షరవేదం/పెద్దపల్లి:** ఏసుక్రీస్తు పూజనీయుడని రచయిత,పాస్టర్ పల్లె శాంతిరాజ్ అన్నారు.పెద్దపల్లి పట్టణం లోని క్రిస్టియన్ కాలనీలో శనివారం పులిపాక అబ్రహం-ఆశా కిరణ్ దంపతుల ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పల్లె శాంతిరాజ్ మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు నాటి యూదా సమాజంలో వేలివేయబడిన వ్యక్తులను ప్రేమతో అక్కున చేర్చుకున్న మనసున్న ప్రేమ గల దేవుడు అన్నారు.ఆయన పవిత్ర జన్మ లోకానికి రక్షణకరమని తెలిపారు. ఏసు కన్య మరియ గర్భంలో జన్మించక ముందు..బైబిల్ లో పేర్కొన్న పాత నిబంధన భక్తులకు అనేకమార్లు ప్రత్యక్షమవుతూ వచ్చాడని తెలియజేశారు. ఏసుక్రీస్తు నిన్న మొన్నటి వాడు కాదని ఆయన ఆది నుండి ఉన్న దేవుడని పేర్కొన్నారు.క్రిస్మస్ మాసంలో క్రైస్తవులు..సమాజంలో దీనులైన వారికి దానధర్మాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అభిలాష కిరణ్,రమ,ప్రణిత క్రైస్తవ భక్తి గీతాలు ఆలపించగా కేక్ కట్ చేసి,శుభాకాంక్షలు తెలిపారు. వార్డ్ కౌన్సిలర్ శ్రీధర్,దళిత నాయకుడు ఈదునూరి రమేష్, మంతని కుమార్,బొంకురి రవీందర్,జైపాల్,జయరాజ్, పల్లె క్రాంతి,పల్లె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గము



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 14:** రాజీ మార్గమే రాజ మార్గము అని కక్షిదారులకు సుప్రీంకోర్టు లోక్ అ దాలత్ ద్వారా పెండింగ్ కేసులను పరిష్కరించుకోవచ్చు మెట్ పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ నాగే శ్వరరావు మండల న్యాయ సేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి చ్చేసిన మెట్ పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ నాగేశ్వర రావు మాట్లా డుతూ కోర్టులలో పెండింగ్ కేసులు లను కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించు కోవచ్చునని తద్వారా ఖర్చులు ఆదా చేసుకోవచ్చని తెలిపారు ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెండిం గ్లో ఉన్నటువంటి పలు సివిల్ క్రిమి నల్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కే సులు మరియు చెక్ బౌన్స్ కేసులు బ్యాంకు కేసులు పరిష్కారం అ య్యాయని తెలిపారు. మెట్ పల్లి జూనియర్ సివి ల్ కోర్టు జడ్జి అరుణ్ కుమార్ న్యా యవాదుల సంఘం అధ్యక్షుడు పు ప్పాల లింబాద్రి పబ్లిక్ ప్రాసిక్యూ టర్ ప్రణయ్ డి.ఎస్.పి రాములు కమిటీ సభ్యులు వెంకటస్వామి శం కర్ రెడ్డి ఏజిపి హఫీజ్ ఉపాధ్య క్షుడు రాంబాబు న్యాయవాదులు వెంకటేశ్వర్లు శ్రీనివాస్ శేఖర్ భాను మూర్తి జగన్ మానస రమేష్ సు నీల్ ప్రతాప్ భూషణ్ రాజేశ్వర్ వెంకటేష్ సిఐ నిరంజన్ రెడ్డి ఎస్సై లు కిరణ్ రాజు నాయక్ తదిత రులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 14:** 13 తారీఖు రోజున మెట్ పల్లి సిఐ ఏ నిరంజన్ రెడ్డి నమ్మకమైన సమా చారం మేరకు రాత్రి 8 గంట ల 45 నిమిషాలకు వేంపల్లి గ్రామం లో నుండి రేషన్ బియ్యం ను అక్ర మంగా తరలిస్తున్నారు అనే సమా చారం మేరకు మల్లాపూర్ ఎస్సై పి కిరణ్ కుమార్ మరియు వారి సి బ్బంది నర్సింగరావు వెంకటేష్ గౌడ్ మరియు రత్నసాగర్ లతో కలిసి వేంపల్లి గ్రామ శివారులో మహేంద్ర బొలెరో పికప్ వాహనం బి ఎన్ టి ఎస్ 18 టి 5471 యందు అక్ర మంగా తరలిస్తున్న సుమారు 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకొని సీజ్ చేసి స్టేషన్ కు తరలించి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు

# ఎస్సి బాలుర వసతి గృహంలో కామన్ మెనూ కార్యక్రమం ప్రారంభించిన తహసీల్దార్...

**అక్షర వేదం/కాల్వ శ్రీరాంపూర్:** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో మెస్, కాస్మెటిక్స్ చార్జీల పెంపు కామన్ డైట్ మెనూ కార్యక్రమం ను తాసిల్దార్ ఎండీ వకీల్ ప్రారంభించారు. వసతి గృహం విద్యార్థులతో పాటు సహపంతి భోజనం చేశారు, వారి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. స్థానిక మాజీ ఎం పి పి గోపగాని సారయ్య గౌడ్, నాయబ్ తహసిల్దార్ శంకర్, గిర్ధవర్లు అజీమ్, రాజేందర్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాం...

- గురుకులాలు, వసతి గృహాల్లోని 8 లక్షల పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడమే లక్ష్యం
- 40 శాతం మెస్ చార్జీలను, 200 శాతం కాస్మెటిక్ చార్జీలను పెంచాం
- రూ.1100 కోట్లతో 25వేల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు
- పిల్లలకు పుస్తకాలు, డ్రెస్సులు పాఠశాల ప్రారంభం రోజే అందించాం
- పిల్లలకు మెస్ చార్జీలను గ్రీన్ ఛానెల్ ద్వారా చెల్లిస్తున్నాం
- క్రీడాభివృద్ధికి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు
- క్రీడల్లో క్రియాశీలంగా ఉండాలని సకల సౌకర్యాలు కల్పించాం
- షేక్ పేట ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో
- వాటర్ ప్లాంట్, బోర్ కు 10 లక్షలు, పాఠశాల మరమ్మతులకు 25 లక్షలు
- పాఠశాలలోని 20 మంది జూడో క్రీడాకారులకు జూడో డ్రెస్ లు
- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రి ,జిల్లా కలెక్టర్
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్







**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 14 :** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ గురుకులాలు, వసతి గృహాల్లో చదివే 8 లక్షల మందికి ఆరోగ్యకరమైన ఆహారం అందించడమే లక్ష్యంగా 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతంకాస్మెటిక్ పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ షేక్ పేట సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బాయ్స్ కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టితో కలసి పాల్గొన్నారు. మంత్రి సంక్షేమ గురుకుల పాఠశాలలోని లైబ్రరీ సందర్శించి అందులోని పుస్తకాలను, కంప్యూటర్ రూమ్ ను డిజిటల్ క్లాస్ లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న కోర్సులను పరిశీలించారు. అనంతరం జ్యోతి పరిధిలోని చేసి కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రమంతా కన్నుల పండుగల ప్రారంభించుకున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం డైట్ ఛార్జి లతో పాటు 200 శాతం కాస్మోటిక్ ఛార్జిలను పెంచడం జరిగిందని స్పష్టం చేసారు. కామన్ డైట్ మెనూ కై ప్రతి యేటా రూ 470 కోట్లు అదనపు భారం పడుతుందని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 11వందల కోట్లతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణాలు, మరమ్మత్తులకు మరమ్మత్తులు చేపట్టామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో చదువుతున్న ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు ఈరోజు హాస్టల్ లలో కామన్ డైట్ మెనూను ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో గురుకులాల్లో చదువుతున్న దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు బలమైన ఆహారం అందించాలని నిపుణులైన డాక్టర్ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు చేశామని అన్నారు.నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని వారి భవిష్యత్తుకు ప్రభుత్వం అభయ హస్తం ఇచ్చిందన్నారు. ప్రభుత్వం గురుకులాల్లో చేరిన వారికి భరోసా కల్పిస్తున్నామని అన్నారు. గత పాలకుల వలన 10 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయిందని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి ఎన్నో విప్లవత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని స్పష్టం చేసారు. అదేవిదంగా ఉపాధ్యాయులకు ప్రమోషన్ లు ఇచ్చి బదిలీలు చేశామని, కొత్తగా ఉపాధ్యాయ నియమకాలు చేపట్టి అధ్యాపక వర్గ అసహనాన్ని తొలగించామని అన్నారు. అలాగే ఎక్కడైనా నిర్లక్ష్యం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. అదేవిదంగా పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠశాలలో పుస్తకాలు, డ్రెస్ లు సమయానికి అందించామని అన్నారు. ఇప్పుడున్న ధరలను పోలిస్తే 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. గత పాలకుల వలన గతంలో కిరాయిల ఇవ్వలేదని గురుకుల అద్దె భవనాలు ఖాళీ చేసే పరిస్థితి ఉంటే అద్దె బిల్లులు చెల్లించామని అలాగే మెస్ ఛార్జీలు గ్రీన్ ఛానెల్ ద్వారా చెల్లించడం జరుగుతుందని అన్నారు. దేశ భవిష్యత్ యువతపై ఉందని రాబోయే కాలంలో ఆరోగ్యంగా ఉంటూ మానసికంగా బలంగా ఉంటూ తెలంగాణ అభివృద్ధిలో మీరంతా భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ పాఠశాల, కళాశాల విద్యార్థులు ఎక్కువగా జూడో, చేస్ లో ఇక్కడ ఎక్కువగా ఆడుతున్నారని క్రీడలు వలన మానసిక ఉల్లాసం తో పాటు క్రీడాల వలన ఐక్యత, సోదరభావం పెరుగుతుందని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ నవ రత్నాలు స్థాపించి టెక్నికల్ గా దేశం ఎక్కడికో ఎదిగిందని ఈ సందర్భంగా గుర్తుచేసారు.మీకు మున్సిపల్ వాటర్ రేపటి నుండి ఉచితంగా అందించడం జరుగుతుందని అలాగే ఒక బోర్ వేసి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మౌళిక వసతులు కల్పనలు 25 లక్షలు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. 20 మంది జూడో క్రీడాకారులకు జూడో డ్రెస్ లు కలెక్టర్ ఆధ్వర్యంలో అందిచడం జరుగుతుందని తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వస్తుందని, అక్కడ కూడా పెద్ద ఎత్తున సీట్లు సంపాదించాలని సూచించారు. తెలంగాణ రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు పెరుగుతున్నాయని ప్రజా రవాణా వ్యవస్థలో చట్టాలను కఠినంగా చెపడుతామని అలాగే నెల రోజుల్లో ఇక్కడ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు రోడ్డు నిబంధనల పై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. తదుపరి డైనింగ్ హాల్ లో విద్యారలతో మంత్రి, కలెక్టర్ కలసి సహపంక్తి భోజనం చేసారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు, సంక్షేమ హాస్టల్ లలో వసతులు మెరుగు పడేలా40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రతి సంవత్సరం 470 కోట్లు రూపాయల అదనపు భారం పడుతున్నప్పటికీ డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. వసతి గృహాల్లో సానిటేషన్, వెంటిలేషన్, హైజానిక్, రుచికరమైన ఆహారం అందించుటకు ఇది తొలి అడుగు అని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మంచి చదువు, ఆహారం అందిస్తుందని అన్నారు. విద్యయే ప్రగతికి తొలిమెట్టు, చదువుకు మించిన ఆస్తి లేదు దాన్ని మించిన గౌరవం లేదని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్విని ఏం చేసుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తమ ఇన్స్టిట్యూషన్ కు, ఊరికి గర్వకారణంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, ఆర్డిఓ సాయిరామ్, ఇంచార్జ్ డిడి సోషల్ వెల్ఫేర్ కోటాజీ,ప్రిన్సిపాల్ బాలస్వామి, డిఎఫ్ఓ ప్రత్యేక అధికారి టి.వెంకన్న, ఈఈ ఆర్అండ్ బీ ఈఈ మనోహర్ బాబు, డిఎం సివిల్ సప్లై సాయి అరుణ్ కుమార్, తహసీల్దార్ నయీమోద్దీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు స్వగ్రామంలో దత్తాత్రేయ నవరాత్రుల్లో పూజలు !



**అక్షర వేదం/మంథని:** మంత్రి శ్రీధర్ బాబు స్వగ్రామం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దత్త నవరాత్రుల సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిగాయి.ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాతృమూర్తి సోదరుడు దుద్దిళ్ళ శ్రీను బాబు దంపతులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు దేవాలయ ప్రాంగణంలో సతిసమేతంగా చండి యాగం లో పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు వీరికి తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు దేవాలయానికి విచ్చేసి దత్తుని సేవలో తరించారు.అనంతరం శ్రీను బాబు మాట్లాడుతూ ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పై చూపాలని వేడుకున్నట్లు తెలిపారు.


## అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత నీకు లేదు పుట్ట మధు



**అక్షర వేదం/మంథని:** మంథనిలోని ప్రెస్ క్లబ్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయిలి ప్రసాద్ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అనేక మాయమాటలు చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కెసిఆర్ మీద ఎన్ని కేసులు పెట్టాలని నాయకులు ప్రశ్నించారు.ఓడేడు బ్రిడ్జ్, తాడిచెర్ల భూపాల్ పల్లి రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని పుట్ట మధు మాట్లాడారుకదా.? పదేళ్లు పుట్ట మధు గాడిదలు కాసిండా అని నాయకులు ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడే మేలు జరిగే ఏ పనినైనా మా నాయకులు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పూర్తి చేస్తారని తెలిపారు. 80% ఉన్న బీసీల కోసం పోరాటం చేస్తా అంటున్నావ్?10 సంవత్సరాలు అధికారంలో ఉన్నావు కదా ఎంతమంది బీసీలను అభివృద్ధి పదంలోకి తీసుకువచ్చినవ్ ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇపిచ్చినవ్,ఎంతమంది దళితులకు దళిత బంధు, ఎంతమంది బీసీలకు బీసీ బంధు ఇపిచ్చినవ్ అని మేము అడుగుతా ఉన్నాం. కాపు సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ అయినా నిర్మించినవా అని వామన్ రావు దంపతులు హత్య కేసులో ఇక్కడున్నటువంటి బీసీ ఎస్సీలను ఉసిగొల్పి జైలు పాలు చేసిన దుర్మార్గుని నువ్వు కాదా పుట్ట మధు? ఈ సందర్భంగా ప్రశ్నిస్తా ఉన్నాం. జేఎన్టీయూలో వందల మంది ఎస్సీ, ఎస్టీ బీసీలను తొలగించిన నీచ చరిత్ర నీది కాదా పుట్టమధు.నీతి నిజాయితీ గురించి మాట్లాడతావున్నావ్ నువ్వు నీ సతీమణి నీ అల్లుళ్ళు పచ్చని పొలాల మీద మీడుతల దండు పడ్డట్టు మంథని నియోజకవర్గం మీద పడి దోచుకొని దాచుకున్న చరిత్ర నీది గంజి,గట్క,అంబలి అన్నావు. ఇప్పుడు రాజగృహ, ఫాంహౌస్ లు, చేపల చెరువులు,వందల ఎకరాల భూములు, వేలకోట్ల ఆస్తులు కూడగట్టుకున్న ఇవన్నీ ఎక్కడి నుండి వచ్చినయి? నువ్వు నీతి నిజాయితీ గురించి మాట్లాడితే మంథని నియోజక వర్గ ప్రజలు నవ్వుతున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాం. నువ్వు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే మూడుసార్లు ఓడిపోయినవ్ అంటే ఇక్కడున్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలంతా నిన్ను వ్యతిరేకిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేస్తా ఉన్నాం. శ్రీధర్ బాబు నాయకత్వంలో ఈ మంథని నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని నమ్మి ఇక్కడున్నటువంటి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల జీవితాల్లో దుద్దిల్ల శ్రీధర్ బాబు వెలుగులు నింపుతారని వారి నాయకత్వాన్ని బలపరుస్తూ వారిని గెలిపిస్తున్నారని ఈ సందర్భంగా తెలియ జేస్తా ఉన్నాం.నువ్వు 2014లో గెలిచిన తర్వాత అనేకమంది బీసీల పైన దాడులు చేసింది. నిజం కాదా.? అనేకమంది ఎస్సీలను హత్యగావించింది. నిజం కదా అని ఈ సందర్భంగా అడుగుతూ కులాల మధ్య చిచ్చు రేపుతూ మాట్లాడితే బ్రాహ్మణ సామాజిక వర్గం మీద విరుచుకుపడుతున్నావ్ కులాలు కాదు ఈ ప్రాంతానికి కావాల్సింది అభివృద్ధి కావాలే మా నాయకుడు శ్రీధర్ బాబు విజన్ ఉన్న నాయకుడు మీరు నీ పంథ మారచ్చుకోకుండా ఇలాగే కులాల మధ్యలో చిచ్చు పెడుతూ ఈ ప్రాంతంలో అల్లర్లు చెలరేగే విధంగా మాట్లాడుతున్నారు. పోలీసు వారిని మేము కోరుతున్నాం. పుట్ట మధు పైన కేసు నమోదు చేయాలే అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాడని పోలీసు వారిని కోరుతా ఉన్నాం. జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న, జనగామ నరసింగారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్,ఎన్ఎస్యూఐ డివిజన్ అధ్యక్షులు కెక్కేర్ల సందీప్ నాయకులు మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్, జనగామ సదవలి, పెరుగుతేజ,అక్కపక సది,చంద్రు విజయ్, రంజిత్ పాల్గొన్నారు..

## గత చరిత్రను తుడి చేసే వారు చరిత్రహీనులు అవుతారు

- రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే దిశగా ముఖ్యమంత్రి చేష్టలు
- అందరి సమన్వయం సహకా రంతోనే ఆనాడు తెలంగాణ తల్లికి రూపకల్పన
- ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడింది
- అక్కరకు రాని పనులతో కాలక్షేపం చేసే దిశగానే కాంగ్రెస్ పాలన
- బిఆర్ఎస్ నేత,అడ్వకేట్ జేడి.సుమన్



**అక్షర వేదం/కోరుట్ల డిసెంబర్ 14:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 9న ఆవిష్కరించిన విగ్రహన్ని తెలం గాణ తల్లి అనడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయడ మేనని మలిదశ తెలంగాణ ఉద్య మకారుడు బీఆర్ఎస్‌నేత న్యాయ వాది జేడి సుమన్ పేర్కొన్నారు శ నివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో అయన మా ట్లాడుతూ గత చరిత్రను తుడి చేయాలనీ చూసే వారు చరిత్ర హీ నులుగా మిగిపోతారని అన్నా రు.వట్టికోట ఆళ్వార్‌స్వామి దాశ రథి తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని తమ కవితలు రచనల్లో తెలిపారని గుర్తుచేశారు.దానికి అనుగుణంగా ఉద్యమనేత కేసీఆర్‌తోపాటు ఉ ద్యమకారులు కవులు రచయిత లు కళాకారులు అందరి సమన్వ యంతో తెలంగాణ తల్లికి రూప కల్పన చేశారని గుర్తుచేశారు.ఇ పుడు కాంగ్రెస్ గుర్తుతో ప్రభుత్వం రూపొందించిన ఆ తల్లి తెలంగాణ ప్రజలకు మింగుడుపడదని అన్నా రు.సంస్కృతీ సంప్రదాయాలకు జీవోలు ఉండవని స్పష్టం చేశా రు.గత విగ్రహం చూస్తే ఆరాధన భావం కలిగి అందరినీ ఆకర్షించే విధంగా ఒక దేవత మాదిరిగా రూ పాంతరం పొందిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే రాజకీయాల కుట్రతో తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖ లు మారుస్తూ తెలంగాణ గీతం కూ డా మార్చడం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు.కేవలం రాజకీ య దురుద్దేశంతోనే విగ్రహం మా ర్పు జరిగిందని కెసిఆర్ పై ఉన్న కో పంతో కక్షపూరితంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి మళ్లీ కొత్తగా తయారు చేయడం పట్ల ప్రజల్లో వ్యతిరేక భావన నెలకొన్నదని అ న్నారు.ఉద్యమ కాలంలో ప్రజల గుండెల్లో ఉన్న వాటిని ఎవరు చేరి పేయాలేరని హెచ్చరించారు.ఈ రా ష్ట్రంలో ప్రజా సంక్షేమం కుంటుప డిపోతుందని ఇప్పటివరకు ప్రజా సమస్యలు గాలికి వదిలి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిప డ్డారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు గతంలో ఉన్న సంక్షేమ పథకాల పేర్లు మార్పు చేయడం సొల్లు కబు ర్లు చెప్పడానికి కాలం సరిపోతుం దని ఇప్పటివరకు ఎలాంటి అభి వృద్ధి చేయలేదని తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్పు చేయవలసిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు.ఈ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా ఉందని చెప్పిన ముఖ్య మంత్రి ఎందుకు ప్రజాధనాన్ని దు ర్వినియోగం చేస్తూ అనవసరమైన పనులు చేస్తున్నాడని ప్రశ్నించా రు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమ లు చేయాలని ఆరు మోసాలు 42 0అబద్దాలను వెంటనే అమలు చే యాలని ఆయన డిమాండ్ చేశా రు.ఇప్పటికి ఏ ఒక్క హామీని కూ డా పూర్తి స్థాయిలో అమలు చేయ కుండా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షే మాన్ని విస్మరించిందని తుపాకీ రాముడు చెప్పే మాయ మాటలు ముఖ్యమంత్రి మానుకోవాలని ఆ యన సూచించారు ఇప్పటికైనా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చా లని లేనియెడల ప్రజాగ్రహానికి గురి కాక తప్పదనిఇలానే పాలనను కొ నసాగించి కాలక్షేపం చేయాలని చూస్తే మీరు చేసే వికృత చేష్టలకు బి ఆర్ ఎస్ పార్టీ అడుగడుగునా అడ్డు కట్టలు వేసి ప్రశ్నిస్తునే ఉం టుందని హెచ్చరించారు.

## 21జీవో ఉపసంహరించాలి: ఐ కృష్ణ

**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 14:** వామపక్ష పార్టీల ను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 21 వెంటనే సవరించాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ డిమాండ్ చేశారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో సంఘటిత అసంఘటిత కార్మికులు సుమారు రెండు కోట్ల మంది ఉంటారని వారికి ప్రాతినిధ్యం వహిస్తున్న సిఐటియు, హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు, టిఎన్టియుసి లను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదని, సంఘటిత, అసంఘటిత కార్మికుల కనీస వేతనాలు, సమస్యల పరిష్కారం, నిర్ణయాలలో వామపక్ష సంఘాలకు ప్రాతినిధ్యం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 21 జీవో ప్రకారం ఐ ఎన్ టి యు సి, ఎఐటియుసి సభ్యులను ప్రకటించడానికి తీవ్రంగా ఖండించారు. ఒక ఐ ఎన్ టి యు సి ఏఐటీయూసీకి మాత్రమే గుర్తింపునిస్తూ సభ్యులుగా ప్రకటించడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. ఈనెల 16న హైదరాబాదులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, అందులో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అన్ని కార్మిక సంఘాలకు అవకాశం కల్పించేలా సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వామపక్ష సంఘాలకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని లేనట్లయితే ఆందోళన తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ నాయకులు బి అశోక్, చిలుక శంకర్, దుర్గయ్య, ప్రవీణ్, సాంబయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

